'పీఎం విశ్వ కర్మ యోజన' ను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్, డిసెంబర్ 24 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని చేతివృత్తి దారులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వ కర్మ యోజన పథకం మొదటి దశలో రూ. 13వేల కోట్లు కేటాయించారని అన్నారు. వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి వృత్తిదారులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

27న అయ్యప్ప మండల పూజ

కట్టంగూర్, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని సాయి మణికంఠ దేవాలయంలో ఈ నెల 27న అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ గురు స్వామి గాదగోని వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా గణపతి పూజ, అభిషేకాల అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సాయం

వేములపల్లి, డిసెంబర్ 24 : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బారి జగన్ (32) ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులను ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పందుల సైదులు, కానుగు రాములు, రమణయ్య, భీమయ్య, గిరి బాబు, హరీశ్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్24: చౌటుప్పల్ మండల పరిధిలోని ఉమ్మడి కొయ్యలగూడెం పద్మశాలి సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటుచేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బాలరత్నం, ఉపాధ్యక్షుడిగా బాలకృష్ణా, ప్రధానకార్యదర్శిగా కృష్ణా, కోశాధికారిగా గోవర్ధన్‌తో పాటు మరికొంత మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఈశ్వరమ్మ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు గడ్డం జయశంకర్, మాజీ సర్పంచ్ మాచర్ల కృష్ణా, నాయకులు నర్సింహ్మ, హరేకృష్ణా పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి సాధిద్దాం

- మండల సమావేశంలో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం, డిసెంబర్ 24: కలిసికట్టుగా పని చేసి మండలాభివృద్ధి సాధిద్దామని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్ మండల కేంద్రంలో ఎస్టీ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరగా పై అధికారులతో మాట్లాడి చెప్తామన్నారు. పెద్దదేవులపల్లి ఎంపీటీసీ అంబటి రాము మాట్లాడుతూ మిషన్ భగీరథ రావడం లేదని, ఎన్నిసార్లు ప్రస్తావించినా లాభం లేదన్నారు. అంజనపల్లి రెవెన్యూ శివారులోని 335 సర్వే నెంబర్‌లో పట్టాలు ఇప్పించాలని సర్పంచ్ రెవెన్యూ అధికారులను కోరారు. అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

బయటి వ్యక్తులు హాజరు..

సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు సంబంధం లేని కొందరు బయటి వ్యక్తులు సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. మహిళ సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లో వారి భర్తలతో పాటు ఆయా గ్రామాల నుంచి ఎమ్మెల్యేను కలవడానికి వచ్చిన వారంతా సర్వసభ్య సమావేశంలో కూర్చొన్నారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, పీఆర్ ఏఈ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ భిక్షం రాజు, అగ్రికల్చర్ ఏఓ పార్వతిచౌహాన్, ఏపీఎం అశోక్, పీహెచ్‌సీ డాక్టర్ రమావత్ శంకర్, పశువైద్యాధికారులు శశికళ, జ్ఞానేశ్వర్‌ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రజిని, వరలక్ష్మి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొన్నారు.

పదవీకాలం పొడిగించాలని సర్పంచ్‌ల వినతి

కరోనా కాలంలో రెండేండ్లు వృథాగా పోయాయని, ప్రజలకు సేవ చేసేందుకు పదవీ కాలం పొడిగించాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు వినతిపత్రం సమర్పించారు.

కట్టా శేఖర్‌రెడ్డికి మాతృవియోగం

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శ

మాడ్గులపల్లి, డిసెంబర్ 24 : రాష్ట్ర సమాచార శాఖ మాజీ కమిషనర్, మాడ్గులపల్లి మండలం మర్రిగూడెంకి చెందిన కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి జానమ్మ (95) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. ఆమె భౌతికకాయాన్ని సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు పోకల రాజు, యల్దండ లింగారెడ్డి, వెన్న శ్రవణ్, కట్టా సిద్ధార్థ, దర్శనం రాంబాబు, నరేందర్‌రెడ్డి, ఏడుకొండలు ఉన్నారు. అలాగే రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. శేఖర్‌రెడ్డికి ఫోన్ చేసి పరామర్శించారు.

జానమ్మ (ఫైల్)

జానమ్మ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య

పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేస్తాం

- 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం
- ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, డిసెంబర్ 24 : రాబోయే రెండు మూడేండ్లలో దేవరకొండ నియోజకవర్గంలోని డిండి ఎత్తిపోతల, పెండ్లిపాకల రిజర్వాయర్, నక్కలగండి తదితర పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి 1.60 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బాలూనాయక్ తెలిపారు. అదివారం మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి అలయంలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. అనంతరం దేవరకొండ ఎమ్మెల్యేగా ఎన్నికై మొదటిసారి మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యర్యంలో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ ఎంఏ ఖైసర్‌ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేశ్, నాయిని మాధవరెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పూరే జనార్దన్, నీలా లక్ష్మయ్య, నీలం శ్రీనివాస్, రామకృష్ణ, అందుగుల ముత్యాలు పాల్గొన్నారు.

మహాలక్ష్మమ్మ ఆలయంలో పూజలు..

చందంపేట : మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మహాలక్ష్మమ్మ జాతరలో ఎమ్మెల్యే బాలూనాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించింది. ఎంపీపీ పార్వతీచందునాయక్, జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ జాన్‌యాదవ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: సన్మాన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

జీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నేరెడుగొమ్ము(చందంపేట) : నేరెడుగొమ్ము మండలంలోని చిన్నమునిగల్‌కి చెందిన బానోతు సునీల్, సంధ్య దంపతులు ఇటీవల మృతిచెందారు. దాంతో వారి కుమార్తె సంజన చదువుకు అయ్యే ఖర్చును భరించేందుకు జీఆర్ ఫౌండేషన్ ముందుకొచ్చింది. ఆదివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి ఎమ్మెల్యే బాలూనాయక్ చేతుల మీదుగా రూ.5 వేలను ఆర్థిక సాయంగా అందజేసింది.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

చందంపేట, డిసెంబర్ 24 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నిర్వహించిన మహాలక్ష్మమ్మ జాతరకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ రవీంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, నాయకులు ఏర్పుల గోవిందు యాదవ్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, బెజవాడ వెంకటయ్య, సర్పంచ్ రోజా రవినాయక్, కేతావత్ శంకర్ నాయక్, వడ్త్య బాలూనాయక్, కేతావత్ శంకర్‌నాయక్, సీత శ్రీను, పరమేశ్, ముత్యాల రాములమ్మ, రవి, ఆంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

మహాలక్ష్మమ్మ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ప్రజలపై అయ్యప్ప స్వామి కృప

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
- మునుగోడులో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

మునుగోడు, డిసెంబర్ 24: ప్రజల పై అయ్యప్ప స్వామి కృప తప్పకుండా ఉంటుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద అయ్యప్ప మాలధారులు ఆదివారం ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అయప్ప మాలధారులు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత, రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, భీమనపల్లి సైదులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్: మండల కేంద్రంలోని సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం అయ్యప్ప మాలధారులకు అన్నదానం ఏర్పాటుచేశారు. వేల్పూరి శ్రీలక్ష్మి, మధుబాబు దంపతులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాలధారులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాముగౌడ్, ఆంజనేయులు, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి

నందికొండ, డిసెంబర్ 24: ప్రపంచ పర్యాటక ప్రాంతమైన నందికొండలో పండుగ సెలువు కావడంతో ఆదివారం పర్యాటకులతో సందడి నెలకొన్నది. తెలంగాణ టూరిజం కృష్ణా నదిలో ఏర్పాటు చేసిన జాలిట్రిప్పుకు పర్యాటకులు ఆసక్తి చూపారు. నల్లమల్ల అడువుల సహజ అందాల మధ్య లాంచీ ప్రయాణం బాగుందని పర్యాటకులు తెలిపారు. నదీ తీరంలో పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ, లాంచీస్టేషన్ పరిసరాలలో పర్యాటకులు భోజనాలు చేస్తూ సరదాగ గడిపారు. పర్యాటకులతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, డ్యాం పరిసరాలు కిటకిటలాడాయి.

నాగార్జునకొండకు లాంచీలో వెళ్తున్న పర్యాటకులు

'సాయికుమార్ మృతిపై సమగ్ర విచారణ జరుపాలి'

నీలగిరి, డిసెంబర్ 24. నల్లగొండ పట్టణంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి సాయికుమార్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా ఎస్పీ అపూర్వ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఇంటర్ సెకండియర్ చదువుతున్న సాయికుమార్ రైలు పట్టాలపై శవమై కనిపించాడని తెలిపారు. ఎవరో ఫోన్ చేస్తే రాత్రిపూట హాస్టల్ నుంచి వెళ్లినట్లు తెలుస్తుందని, అతను వెళ్లే సమయంలో ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. హాస్టల్‌లో కనీసం వాచ్‌మెన్ కూడా లేడని, రాత్రి విద్యార్థి అక్కడ నుంచి ఎలా వెళ్లాడు. ఎవరైనా తీసుకెళ్లారా.! శవమై తేలడానికి గల కారణాలు ఏమిటో దర్యాప్తు చేపట్టాలని కోరారు.

మానస విహార్ కాలనీ నివాస సంక్షేమ సంఘం కమిటీ

నీలగిరి, డిసెంబర్ 24. నల్లగొండ పట్టణం హైదరాబాద్ రోడ్‌లోని మానస విహార్ కాలనీ నివాస సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం కమ్యూనిటీ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చక్రపాణి, అధ్యక్షుడిగా రిటైర్డ్ హెచ్ఎం ఆర్.నీలంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మణాచారి, కార్యదర్శిగా నాగేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా కిరణ్‌కుమార్, సభ్యులుగా మీనారెడ్డి, సతీష్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రిటైర్డ్ సహకార అధికారి చక్రపాణి వ్యవహరించారు. సభ్యులు స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

మానస విహార్ కాలనీ నివాస సంక్షేమ సంఘం కమిటీ బృందం

నేడే క్రిస్మస్

- చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయనున్న క్రిస్టియన్లు

రామగిరి, డిసెంబర్ 24: క్రిస్టియన్లకు అత్యంత పవిత్రమైన పండుగ క్రిస్మస్. ఈ వేడుక సోమవారం జరుగనుంది. ఇప్పటికే వారం రోజులుగా సెమీ క్రిస్మస్ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో అన్ని చర్చిలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. మరో వైపు ఇండ్లపై స్టార్లను పెట్టారు. శాంతాక్లాజ్‌ల గిఫ్ట్‌లతో చిన్నారులు సందడి చేస్తున్నారు. సోమవారం క్రిస్మస్ సందర్భం గా అన్ని చర్చీల్లో ప్రార్థనలు, కేక్ కటింగ్‌లు చేయనున్నారు.

హాలియా: క్రైస్తవ సోదరులు సోమవారం క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగ సందర్భంగా శనివారం అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా చర్చీలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. హాలియాలోని నిర్మలచర్చిలో సిస్టర్స్ ఏసుప్రభు జననం, తదితర విషయాలను కండ్లకు కట్టినట్లు చూపించారు. పశువుల కొట్టాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మిర్యాలగూడ టౌన్: క్రిస్మస్ వేడుకలను పురస్కరించకుని పట్టణంలోని చర్చీలు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబయ్యాయి. ఆదివారం పట్టణంలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన దుస్తులను పంపిణీ చేశారు.

హాలియాలోని నిర్మల చర్చిలో అలంకరణ

నల్లగొండ: విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన తెలుగు బాపిస్టు చర్చి

మిర్యాలగూడ టౌన్ : విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించిన పట్టణంలోని ఎఫ్‌సీఐ వద్ద ఉన్న హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి

బాల్నెంపల్లిలో అయోధ్య తలంబ్రాల ఊరేగింపు

అడవిదేవులపల్లి, డిసెంబర్ 24 : అయోధ్య రాములవారి తలంబ్రాలు మండల కేంద్రానికి చేరుకోగా ఆదివారం బాల్నెంపల్లి గ్రామంలో తలంబ్రాలకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తలంబ్రాలకు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి కిరణ్‌కుమార్‌శర్మ పాల్గొన్నారు.

త్రిపురారం: తలంబ్రాల పంపిణీకి రామస్వామి ఆలయంలో కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామగ్రామాన ప్రతి ఇంటికి తలంబ్రాలు వెళ్లాలన్న లక్ష్యంతో కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమీవర్‌రెడ్డి తెలిపారు. త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహిం చారు.

గిరిజనులకు చట్టాలపై అవగాహన

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 24: మండలలోని ఎర్రచెరువుతండాలో ఆదివారం గిరిజనులకు చట్టాలపై సమాచార హక్కు చట్టం ప్రజావేదుల న్యాయ సేవా సమితి నాయకులు అవగాహన కల్పించారు. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడారు.

మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదయ్య

గుర్రంపోడ్, డిసెంబర్ 24: మండలంలోని పోచంపల్లికి చెందిన యాదయ్య మాదిగ మహజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా అధ్యక్షుడిగా పోలేని యాదయ్య 15 ఏండ్లు పనిచేశారు. మునుగోడు పరిశీలకుడిగా, నాగార్జునసాగ్ నియోజకవర్గ కోఇన్‌చార్జిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మార్పీస్ వ్యవస్థాప కులు మందకృష్ణ మాదిగ సహకారంతో ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నందికొండ, డిసెంబర్ 24: పైలాన్‌కాలనీలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. తమకు చదువులు చెప్పిన గురువులు అహల్యలక్ష్మి, శేషును శాలువాలు, పూలమాలతో సన్మానించారు. సునీత, పద్మ, ఉపేంద్ర, శోభ, గంగా, జలీల్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

శ్రీనివాస్‌నగర్‌లో చోరీ

- బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 24 : తాళం వేసిన ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడి బంగారు ఆభరణాలు, నగదును అపహరించుకుపోయారు. ఈ ఘటన మిర్యాలగూడ మండల పరిధి శ్రీనివాస్‌నగర్‌లో శనివారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్ఐ దోరెపల్లి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు హైదరాబాద్‌లో ఉంటున్న తన కుమారుడికి డెంగీ జ్వరం రావడంతో ఈ నెల 18న ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఆదివారం ఉదయం వెంకటేశ్వర్‌రావు ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న విద్యాసాగర్ అనే వ్యక్తి వెంకటేశ్వర్‌రావుకు ఫోన్ చేసి గేటుకు తాళం వేసే ఉంది ఇంటి తలుపులు మాత్రం తెరిచి ఉన్నట్లు తెలిపాడు. వెంకటేశ్వర్‌రావు హుటాహుటిన శ్రీనివాస్‌నగర్‌కు వచ్చి చూడగా ఇంటి, బీరువా తాళాలు, కబోర్డు తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించాడు. పరిశీలించగా బీరువాలో ఉన్న సుమారు 13 తులాల బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారమివ్వగా నల్లగొండ క్లూస్ టీమ్, డీఎస్పీ వెంకటగిరి చోరీ ప్రదేశాన్ని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పద్మశ్రీ కల్యాణ సుందరాన్ని కలిసిన ఆనందం దుర్గాప్రసాద్

రామగిరి, డిసెంబర్ 24: పద్మశ్రీ అవార్డు గ్రహీత కల్యాణ సుందరంను ఆదివారం చెన్నైలోని ఆయన నివాసంలో నల్లగొండ నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఎన్జీ) గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. 36 ఏండ్లుగా కల్యాణ సుందరం గ్రంథపాలకులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చిన రూ. 18 లక్షలను అనాథాశ్రమాల్లోని పేద విద్యార్థుల విద్యకోసం దానం చేశారు. ఆయనను అమెరికా ప్రభుత్వం మ్యాన్ ఆఫ్ మిలినీయం అవార్డు ప్రకటించి అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ రూ.30కోట్ల నగదును అందించింది. సుందరం జీవిత చరిత్ర నేటి తరానికి అందించాలనే సంకల్పంతోనే ఆయనను కలిసినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.

పద్మశ్రీ కల్యాణ సుందరంతో ఎన్జీ కళాశాల అధ్యాపకుడు ఆనందం దుర్గాప్రసాద్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మల్లాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | రామన్నపేట: 9182777638